# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

**- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**





**పులివెందుల కదిలించే వార్త మే 8** పులివెందుల అర్బన్ పరిధిలోని శ్రీరామ్ టెంపుల్ మరియు రాజీవ్ నగర్ కాలనీలలో శుక్రవారం "ఫ్రైడే--డ్రైడే" కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో దోమకాటు వల్ల వచ్చు వ్యాధులు గురించి అవగాహనా కల్పించి, కరపత్రాలు పంపిణిచేసి నిల్వల నీటిని తొలగించడమైనది. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, నీటి పాత్రలను శుభ్రపరచడం, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సిద్దయ్య సూచించారు. ప్రతి కుటుంబం వారానికి ఒక రోజు "డ్రైడే" పాటిస్తే దోమల పెరుగుదలను సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ హెప్సిబా, ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, చిన్ని, స్వర్ణ, లక్ష్మి ఆశా కార్యకర్తలు, సునీత, లక్ష్మి దేవి పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్డు కోసం నివాసితుల వినతి

**- ఫిర్యాదు మేరకు ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మునికుమార్**



**పులివెందుల కదిలించే వార్త మే 8**

పులివెందుల పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న చందమామ డాబా వెనుక వైపున గల హనుమాన్ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక నివాసితులు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మునికుమార్, ఏఈ రాజేష్ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఇప్పటికే అండర్ డ్రైనేజ్ పనులు పూర్తయ్యాయని, ఇంకా వాటర్ లైన్ మరియు సీసీ రోడ్డు పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రాలు అందజేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ మునికుమార్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి నివేదికలు పంపించి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని, త్వరితగతిన రోడ్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, హనుమాన్ నగర్ నివాసితులు పాల్గొన్నారు.

# ముస్లిం ల పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు డీజే, బ్యాండ్ ,నిషేధం

**- ముస్లిం మత పెద్దలు**



**పులివెందుల కదిలించే వార్త మే 8** పులివెందుల నియోజకవర్గంలో ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఫంక్షన్లకు, పెళ్లిళ్లకు డీజే, బ్యాండు వాయిద్యాలు, పటాకులు నిషేధించినట్లు పులివెందుల జిమ్మో దారులు,మతవల్లీలు, ఖాజీలు, ఉలమా వ ఆఇ మ్మ కమిటీ సభ్యులు శుక్రవారం నిర్ణయించారు. ఈ సందర్భంగా శుక్రవారం పులివెందుల పట్టణంలోని మెయిన్ బజార్లో ఉన్న మసీదులో వారు విలేకరులతో మాట్లాడుతూ కాలుష్యరహితం గా జరుపుకోవడానికి ,ఆడ పిల్ల వారికి అనవసరమైన ఖర్చులు తగ్గించాలని ఉద్దేశము తో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు.అదే విధము గా షుక్రానా రస్క్ కూడా చేయరాదు అని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందుకు వ్యతిరేకించిన ఎడల ఖాజీలు నికాహ్ చదివివించడానికి రారని నిర్ణయం తీసుకోవడము జరిగినది తెలిపారు. ఈ నిర్ణయం 08-05-2026 నుండి అమలు అవుతుంది అని తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చవెళ్ళి గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి





**పులివెందుల రూరల్ కదిలించే వార్త మే 8** పులివెందుల మండలం, అచ్చవెళ్ళి గ్రామంలో వెలసిన భక్తుల ఇలవేల్పు శ్రీ గంగమ్మ తల్లిని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దర్శించుకున్నారు. గ్రామ పర్యటనలో భాగంగా అమ్మవారి ఆలయానికి చేరుకున్న ఆయనకు, ఆలయ అర్చకులు మరియు గ్రామస్థులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. లోకకళ్యాణం కోరుతూ, నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ తల్లిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప. డి సి ఎమ్ ఎస్ ఛైర్మన్. వి.జయప్రకాష్ నారాయణ బాబు , బొజ్జా మైసూరా రెడ్డి , తాళ్ళపల్లి వెంకటేశ్వర రెడ్డి , మల్లెల శీను తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు గవర్నర్ వైఖరి అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకం, అనైతికం.

**- బిజెపి చేతిలో గవర్నర్ కీలుబొమ్మ.**

**- బలనిరూపన కావాల్సింది అసెంబ్లీలో.గవర్నర్ బంగ్లాలో కాదు.**

**- విజయ్ ని గవర్నర్ ఆహ్వానించాలి.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



**వేంపల్లె కదిలించే వార్త మే 08**

తమిళనాడు ఇన్చార్జి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ వైఖరి అప్రజా స్వామికం, రాజ్యాంగ వ్యతిరేకం, అనైతికమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమిళనాడు గవర్నర్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నారని,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విరుచుకుపడ్డారు. బల నిరూపణ కావాల్సింది అసెంబ్లీలో. గవర్నర్ బంగ్లాలో కాదు అని ధ్వజమెత్తారు. రాజ్యాంగంలో 164 అధికరణ ప్రకారంగా నైనా, గతంలో జరిగిన అనేక సందర్భాల పరంగా నైనా, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారంగా నైనా, సర్కారియా కమిషన్ తదితర కమిషన్ల నివేదికల ప్రకారంగా నైనా శాసనసభలో ఏకైక అతిపెద్ద పార్టీ నాయకుడైన విజయ్ ను గవర్నర్ తక్షణమే ముఖ్యమంత్రిగా ఆహ్వానించి శాసనసభ విశ్వాసం చూరగొనే అవకాశం ఇవ్వాలని తులసి రెడ్డి అన్నారు. 2013లో ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో, 2018లో కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో, 2019లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 1996లో లోక్సభ ఎన్నికల్లో ఏకైక అతి పెద్ద పార్టీ నాయకులను మొట్టమొదట ఆహ్వానించడం జరిగింది అని తులసి రెడ్డి గుర్తు చేశారు. బిజెపి నాయకులు కక్కుర్తి రాజకీయాలకు పాల్పడం అత్యంత దురదృష్టకరమని తులసి రెడ్డి అన్నారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే విజయ్ ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని, అసెంబ్లీలో బల నిరూపణకు అవకాశం ఇవ్వాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్



పులివెందుల కదిలించే వార్త మే8

పులివెందుల డిపో బస్ డ్రైవర్ పులివెందుల నుండి కడప కు వెళ్తున్న బస్ వేంపల్లె దుర్గామాత గుడి పక్కన సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా ఎవరూ లేని అనాథ వృద్ధునికి ప్రతి రోజు ఆహారం ను దానం చేస్తున్నారు. సొంత వారికే ఆహారం అందించని ఈ రోజుల్లో ఎవరో తెలియని ఒక వృద్ధునికి ఆహారం ఇవ్వడం హర్షదయకం అని ప్రయాణికులు,చుట్టు ప్రక్కల ప్రజలు డ్రైవర్ ను అభినందించారు.


## చౌడేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



పులివెందుల కదిలించే వార్త మే 8

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారము పౌర్ణమి పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం, కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారం లో చౌడేశ్వరి అమ్మవారు విశేష పూల అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.. ఈరోజు లక్ష్మీ పౌర్ణమి సందర్భముగా రాత్రి వెన్నెల వెలుగులలో అమ్మవారి ఆలయ ప్రాకారోత్సవము వైభవంగా జరిగినది. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడిబయ్యము,కుంకుమార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేకించి ఆది,మంగళ,శుక్రవారములు,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము. ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి అల్పాహారం స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాల ఏర్పాటు



పులివెందుల కదిలించే వార్త మే 08:పులివెందుల పట్టణంలోని ఆర్.టి.సి కొత్త బస్టాండ్ సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తజనులు ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశారు. ?మే 9 (శనివారం సాయంత్రం) నుండి మే 12 (మంగళవారం) వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, హోమాలు నిర్వహించబడతాయని ?మే 10 (ఆదివారం సాయంత్రం) శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరగనుందని తెలిపారు. ?మే 12 (మంగళవారం) ఉదయం శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం,అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని అదే రోజు సాయంత్రం శ్రీ హనుమద్ విజయోత్సవం - గ్రామోత్సవం ఘనంగా జరగనుందని తెలియజేశారు. ?ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ రాత్రి 8 గంటలకు ప్రత్యేక ప్రదర్శనల లో భాగంగా ?ఆదివారం శ్రీ హనుమాన్ కోలాట బృందం మహిళలచే కోలాటం,?సోమవారం మహిళలచే లేజిమ్స్ ప్రదర్శన,?మంగళవారం గ్రామోత్సవం సందర్భంగా బాలికలచే ప్రత్యేక లేజిమ్స్ ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ విగ్రహ ప్రతిష్ట,కుంభాభిషేక మహోత్సవాలకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు ప్రభుత్వ చర్యలు

**- ఎస్ఎంఎస్ పథకం కింద వ్యవసాయ యాంత్రీకరణ అమలు పారదర్శక ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ**

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 8

యాంత్రికరణ ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించే oదుకు ప్రభుత్వం అందిస్తున్న చర్యలను రైతులు సద్వినియోగపరచుకోవాలని, ఎస్ ఎం ఏ ఎం పథకం కింద వ్యవసాయ యాంత్రీకరణ అమలు పారదర్శక ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియకు రైతులు సహకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. 2025 26 కాలంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు వ్యక్తిగతంగా వ్యవసాయ పరికరాలు వ్యవసాయ శాఖ ద్వారా అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రైతులకు అవసరమైన పవర్ పిల్లర్లు, రోటవేటర్లు, హార్వెస్టింగ్ క్రషర్లు, మందులు పిచికారి చేసేందుకు ఉపయోగించే స్ప్రేయర్లు ఇవ్వనున్నారని వీటితోపాటు నూర్పిడి యంత్రాలు, విత్తన గొర్రెలు, ట్రాక్టర్ తో పని చేసే వ్యవసాయ అనుబంధ పరికరాలు పొందేందుకు ప్రభుత్వం నిర్దేశించిన వెబ్సైట్ అప్లికేషన్ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి కేటగిరీ కింద అందిన దరఖాస్తుల సంఖ్య సామాజిక వర్గాల వారీగా కేటాయించిన లక్ష్యాలకు సంబంధించి మండలాల వారీగా జాబితాలో ఉంచబడుతుందని, దరఖాస్తులు ముగిసిన రెండు రోజులలోపు వ్యవసాయ డైరెక్టర్కు జిల్లాలకు ఇచ్చిన ఆర్థిక కేటాయింపులలోని ట్రాక్టర్ పనిముట్లు లేదా ఇతర కేటగిరి డిమాండ్ ఆధారంగా నిధులను పరస్పరం మార్చుకోవడానికి సమర్పించడానికి లబ్ధిదారుల ఎంపిక ఆన్లైన్ లాటరీ విధానం ద్వారా నిర్వహించబడుతుందని, న్యాయమైన పారదర్శక మరియు జవాబుదారీతనం ఉండేలా జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ నిర్వహించబడతాయని పథకం కింద అనుమతించబడిన ఆర్థిక సహాయం పై ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు జాయింట్ కలెక్టర్చే మంజూరు పత్రాలు జారీ చేయబడతాయని తెలియజేశారు.

## వైయస్ మనోహర్ రెడ్డి చొరవతో యూజీడి సమస్య పరిష్కారం



పులివెందుల కదిలించే వార్త మే 8

స్థానికంగా ఉన్న యూజీడి సమస్యను ప్రజల అభ్యర్ధన మేరకు సంబంధిత అధికారులతో చర్చించి వైయస్ మనోహర్ రెడ్డి సమస్యను పరిష్కరించడం జరిగింది. వివరాలలోకి వెళితే స్థానిక కడప రోడ్డులో నెలకొన్న యూజీడీ త్రాగు నీటి సమస్య ను స్థానికుల విన్నపం మేరకు మాజీ మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి మరియు మాజీ మున్సిపల్ చైర్మెన్ వల్లెపు వరప్రసాద్ చొరవ తీసుకొని మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ జన బాట





పులివెందుల కదిలించే వార్త మే 8 ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకే విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారుల జనబాట కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని విద్యుత్ ఎస్ ఈ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా విద్యుత్ ఎస్ఈ శ్రీనివాసులు,వేంపల్లి ఏడీఈ నాగేంద్ర ప్రసాద్ బృందం నారేపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.గ్రామంలోని పలువురు ప్రజలతో నేరుగా మాట్లాడి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తరచూ విద్యుత్ అంతరాయాలు,పాడైన విద్యుత్ స్తంభాలు వంటి సమస్యలను ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు, పాత విద్యుత్ లైన్ల మార్పు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.లివిద్యుత్ ప్రమాదాల నివారణలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఫైర్ సేఫ్టీ అవగాహన సదస్సు

పులివెందుల ఉదయించే వార్త మే 08:

స్థానిక శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న హెచ్.పి పెట్రోల్ బంకు నందు శుక్రవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో 'ఫైర్ అవేర్నెస్' (అగ్ని ప్రమాదాల నివారణ) కార్యక్రమాన్ని నిర్వహించారు. పెట్రోల్ బంకుల్లో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి మరియు వినియోగదారులకు ఫైర్ సిబ్బంది కీలక సూచనలు చేశారు.?ఈ సందర్భంగా ఫైర్ అధికారులు మాట్లాడుతూ పెట్రోల్ పోయించుకునే సమయంలో మొబైల్ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరం అని బంకు పరిసరాల్లో సిగరెట్,బీడీలు కాల్చడం వంటివి చేయరాదు.చిన్న స్పార్క్ (నిప్పురవ్వ) వచ్చినా భారీ మంటలు చెలరేగే అవకాశం ఉంటుందన్నారు.ఒకవేళ ఆయిల్,డీజిల్ లేదా పెట్రోల్ వల్ల మంటలు ప్రారంభ దశలో ఉన్నప్పుడు,వెంటనే అందుబాటులో ఉన్న 'ఫోమ్ ఎక్స్‌టింగ్విషర్ల'ను (ఖీశ్ఖువ జుఞ్అఅస్త్రబఅంష్ట్రవతీం) వాడాలని ?ఈ ఫోమ్ (నురుగు) మంటలపై పడటం వల్ల ఆక్సిజన్ అందక మంటలు త్వరగా అదుపులోకి వస్తాయన్నారు. అనంతరం,అత్యవసర సమయాల్లో అగ్నిమాపక పరికరాలను (Extinguishers) ఏ విధంగా ఉపయోగించాలో పెట్రోల్ బంక్ సిబ్బందికి ఫైర్ సిబ్బంది ప్రత్యక్షంగా చేసి చూపించి,వారికి శిక్షణ ఇచ్చారు.ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ంటశీ.బి.జగన్నాథ్ రెడ్డి,ం.సూర్య నారాయణరెడ్డి,టఎ .ఉత్తమ రెడ్డి, కె.వి.ఆర్ రమణాచారి వి హేమంత్ రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్





పులివెందుల కదిలించే వార్త మే 08:

స్థానిక వైఎస్సార్ క్రికెట్ స్టేడియం నందు గత 40 రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ యువత క్రికెట్ అభిమానుల కేరింతల మధ్య ఉత్సాహంగా ముగిసింది.కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి సహాయ సహకారాలతో మాజీ కౌన్సిలర్ కోడి రమణ,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, నిరంజన రెడ్డి ల స్పాన్సర్షిప్ తో సాగిన క్రికెట్ టోర్నమెంట్ సాయి గణేష్ ఎలెవెన్స్ మరియు పోలీస్ లెవెన్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సాయి గణేష్ టీమ్ విన్నర్ గా నిలిచింది.రన్నర్స్ గా పోలీస్ ఎలెవెన్స్,భాకరాపురం టీమ్, నాయక్ టీమ్ నిలిచాయి, టోర్నమెంట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు మునిసిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి,మాజీ చైర్మెన్ వరప్రసాద్,పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు.ఇటువంటి టోర్నీ నిర్వహించిన ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి కి క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు శ్రావణ్ రెడ్డి, ఖాదర్,గిరి,శేషు,సతీష్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు, బాలికలకు రక్షణ కవచం శక్తి యాప్.

**- వేంపల్లె మండలం ముత్తుకూరు గ్రామం లో అవగాహన కార్యక్రమం.**

**- వేంపల్లె సి.ఐ నరసింహులు.**





అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

వేంపల్లె కదిలించే వార్త మే 08

జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సి.ఐ నరసింహులు తెలియజేశారు.జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, పాఠశాలలు మరియు కళాశాలల్లో, వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లలో, మహిళలు ఉద్యోగాలు చేసే కంపెనీలలో, గ్రామాలలో, కాలనీలలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు.శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని వేంపల్లె సి.ఐ నరసింహులు తెలిపారు. ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత మరియు దానిని ఎలా ఉపయోగించాలనే దానిపై వేంపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్తుకూరు గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామస్తులకు వేంపల్లె సి.ఐ నరసింహులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

### శక్తియాప్ ఎలా ఉపయోగించాలి

ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నపుడు శక్తి యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చన్నారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ కు కాల్ చేసిన కేవలం 10 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు.ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను వేంపల్లె సి.ఐ నరసింహులు గుర్తు చేశారు.డయల్ 100/112 (అత్యవసర సహాయం)చైల్డ్ లైన్ 1098, (పిల్లల రక్షణ) గృహ హింస181,మహిళ వేధింపులు 1091,సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930,సైబర్ మిత్ర ప్రతి మహిళ తమ భద్రత కోసం ప్రభుత్వ కల్పించిన చట్టాలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి, వారిని చైతన్యవంతులను చేశారు అని తెలిపారు.

# కొనసాగుతున్న ధార్మిక కార్యక్రమాలు

సింహాద్రిపురం కదిలించే వార్త మే 8

సింహాద్రిపురం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం లోశుక్రవారం 4 వ రోజు టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కడపజిల్లా అధ్యర్యం లోధార్మిక కార్యక్రమాలు నిర్వ హించారు . ఈ కార్యక్రమాల్లో భాగంగా రాత్రి 7 నుంచి 8 గం మహిళలచేసామూహికకుంకుమార్చన పూజలనుఆలయఅర్చకులు శ్రీ విజయ రంగ నాయకులు ఆధ్వర్యం లోనిర్వ హించారు. అనంతరంభక్త బృందం చే భజనలు నిర్వహించారు ఆలయధర్మకర్తగంగిరెడ్డిరామచంద్రారెడ్డి కుటుంబసభ్యులు ప్రసాదంగాపాయసంభక్తులకు పంపిణీ చేశారు అలాగేమీసేవలక్ష్మీనారాయణరెడ్డి కుటుంబ సభ్యులు శనగ గుగ్గులుప్రసాదంగా అందజేశారు అలాగేసోమల చెన్నకేశవ రెడ్డి కుటుంబసభ్యులు ప్రసాదంగా అరటి పండ్లనుపంపిణీచేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తరామచంద్రారెడ్డి ఆలయ కమిటీసభ్యులు భక్తులు మహిళలుతదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరగక ముందే జాగ్రత్తలు తీసుకోవాలి.

**- అగ్నిమాపక కేంద్ర అధికారి బి.హరిబాబు**




వేంపల్లె కదిలించే వార్త మే 08

అగ్ని ప్రమాదాలు జరగక ముందే జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణపాయం నుండి బయట పడవచ్చు అని అగ్నిమాపక అధికారి బి. హరిబాబు పేర్కొన్నారు. శుక్రవారం మౌని బాబా ఫిల్లింగ్ స్టేషన్ నందు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాల జరగక ముందే జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాపాయ ప్రమాదాల నుండి బయటపడవచ్చు అని తెలిపారు. మౌని బాబా ఫిల్లింగ్ స్టేషన్ నందు వాహనదారులకు మరియు అక్కడ పని చేయు సిబ్బందికి ఆ ప్రాంత ప్రజలకు అగ్ని ప్రమాదాలపై సిబ్బంది అవగాహన కల్పించారు అగ్ని ప్రమాదం జరిగితే ఎలా బయటపడాలని వాటిపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే సమాచారం ఇవ్వాలని వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం అయింది అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది మహమ్మద్ రఫీ,నవీన్ కుమార్రెడ్డి, సురేష్ రెడ్డి,సంజీవరెడ్డి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారుపాల్గొన్నారు.


# ఈసెట్ ఫలితాలలో లయోలా పాలిటెక్నిక్ విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్



పులివెందుల కదిలించే వార్త మే 8

ఈసెట్ ఎంట్రెన్స్ ఫలితాలలో లయోలా పాలిటెక్నిక్ (వైఎస్ఆర్ఆర్) కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన విద్యార్థిని ఎం.గీతిక రాష్ట్రస్థాయిలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ బ్రిట్టో హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలుపుతూ తమ కళాశాలకు చెందిన ఎన్.పద్మప్రియ స్టేట్ 3వ ర్యాంకు, జి. లోకేష్ స్టేట్ 25వ ర్యాంకులు సాధించి మంచి ప్రతిభకనబరిచారన్నారు.

## తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి






తిరుపతి కదిలించే వార్త 8 మే

తిరుపతిలో గంగమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తుడా ఆఫీస్ వద్ద రాష్ట్ర మంత్రివర్యులు సత్య కుమార్ , స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఘన స్వాగతం పలికిన బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గుండాల గోపీనాథ్, ఆలయ ఈవో జయ కుమార్, బీజేపీ నాయకులు లోక ప్రభాకర్ నాయుడు, అనూష రామకృష్ణ, దీపక్ యాదవ్, చంద్రశేఖర్ రాయల్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, సాయి ప్రసాద్, వరప్రసాద్, భాస్కర్, నవీన్ రాయల్, రెడ్డి బాబు, పార్థసారథి, మల్ల కుప్పం శేఖర్, ఆదం అనిల్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులను మంత్రముగ్ధులను చేసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి స్వర్ణరథోత్సవం



తిరుపతి కదిలించే వార్త 8 మే చంద్రగిరిలో నియోజకవర్గ శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం నిర్వ హించిన స్వర్ణరథోత్సవం భక్తి పార వశ్యంలో కన్నుల పండుగగా జరిగింది. దివ్య కాంతులతో మెరిసిన స్వర్ణరథంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటే శ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయ కటా క్షాలు ప్రసాదించారు.“గోవిందా... గో విందా...” నామస్మరణల మధ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగడం విశేషంగా ఆకట్టుకుంది. మంగళ వాయిద్యాలు, వేదఘోషలు, హారతులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను వసంత మండపానికి వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించారు.మధ్యాహ్నం జరిగిన స్నపన తిరుమంజనంలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంతో పవిత్ర అభిషేకం నిర్వహించి స్వామివారికి విశేష సేవలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, ఇంజనీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కమల్ అమృత్ వాణి- 129 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం ప్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥తాత్పర్యం.ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు.కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి.మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలపరుస్తుంది.కోపం దూరాన్ని పెంచుతుంది. సౌమ్యత జీవన సౌందర్యం.మాటలే సంబంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## ఘనంగా శుక్రవారం సంతోషి మాత ఒడి బియ్యం కార్యక్రమం








అనంతపురం, కదిలించే వార్త, మే 08 :



సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారం జరగనున్న ఒడిబియ్యం కార్యక్రమం ఎనిమిది వారం చెరువు కట్టమీద సంతోషి మాత దేవాలయంలో ఘనంగా జరిగిందిపెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం , దీపాలతో పూజ



ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం సప్తమీ రోజున విశేషంగా సంతోషి మాత అమ్మవారికి ఒడి బియ్యం పెట్టీనారు.ఒడి బియ్యం జరగని ఇద్దరు మహిళలకు ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు.ఆలయ నిర్వాకులు అమ్మ వారి కార్యక్రమాన్ని శాస్త్రోతంగా ప్రభాకర్ గుప్తా నాగమణి నిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి ,సాయి ట్రస్ట్ బృందంరాఘవేంద్ర,నరేష్ , శ్వేత రాఘవేంద్ర,భువన , నవజ్యోతి ,పల్లవి , పద్మ ,శ్రీదేవి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


# హిందీలో ఆధునిక బోధనా పద్ధతుల శిక్షణా తరగతులు...

**- ముగింపు సభ ఘనంగా నిర్వహణ..**

**- అతిథులుగా హాజరైన ప్రముఖులు**









**అనంతపురం, కదిలించే వార్త, మే 08 :** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడే కేంద్రీయ హిందీ సంస్థాన్ ఆగ్రా ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ వారి సహకారంతో హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో అనంతపురంలోని హిందీ సేవాసదన్ భవనంలో ఏప్రిల్ 25వ తేదీ నుండి మే 8వ తేదీ వరకు హిందీ ఉపాధ్యాయులకు హిందీలో ఆధునిక బోధనా పద్ధతుల మీద కేంద్రీయ హిందీ సంస్థాన్ ప్రొఫెసర్ల ద్వార శిక్షణా తరగతులు విజయవంతంగా నిర్వహించడం జరిగినది. శిక్షనా తరగతుల ముగింపు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఆన్లైన్ ద్వార కేంద్రీయ హిందీ సంస్థాన్ ఆగ్రా డైరక్టర్ డా. సునీల్ బాబురావు కులకర్ణి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి.ఇ.వో. శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా హిందీ ప్రముఖులు డా. కాశీభట్ల మురళీకృష్ణ, ఆత్మీయ అతిథులుగా కేంద్ర సహకార మరియు భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడు ఎస్. గైబువల్లి, కన్వీనర్ కేంద్రీయ హిందీ సంస్థాన్ ప్రాంతీయ కార్యాలయంలో రీజనల్ డైరక్టర్ డా. భాస్కర్ కృష్ణాజీ దుబే, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎమ్. ఎమ్.డి. అజ్మతుల్లా, సుధాకర్, కామేశ్వరీ దీపేశ్ బ్యాస్ హాజరయ్యారు. కార్యక్రమమును ప్రార్థన గీతంతో ఆరంభించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుచూ హిందీలో ఆధునిక బోధనా తరగతులు శిక్షణా కార్యక్రమము నిర్వహించినందుకు కేంద్రీయ హిందీ సంస్థాన్ ఆగ్రా వారికి శిక్షణా తరగతులు అనంతపురంలో నిర్వహించడానికి కృషి చేసిన హిందీ సేవాసదన్ వ్యవస్థాపకులు, కేంద్ర ప్రభుత్వ సహకార, భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడు ఎస్. గైబువల్లిని అభినందించారు. శిక్షణా తరగతుల వలన హిందీ ఉపాధ్యాయులకు బోధనలో కోత్త కొత్త విధానాలు అవలంభించి బోధించి విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణలో పాల్గొన్న హిందీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. శిక్షణా తరగతుల వలన హిందీ భాష బోధించడంలో సులభమైన పద్ధతులు, వ్యాకరణంలో మరింత పట్టు సాధించడానికి ఉపయోగపడిందని తెలిపారు. అతిథులను ఘనంగా సత్కరించబడినది. ఈ సందర్భంగా చిత్రచేడు జిల్లా పరిషత్ హైస్కూల్ హిందీ ఉపాధ్యాయురాలు ప్రముఖ హిందీ రచయిత్రి గంగిరెడ్డి విజయా మేరి ద్వార రచించిన విజయా బాల పంచపది లాహిరీ పుస్తకాన్నీ అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. శిక్షణలో పాల్గొన్న 60 మంది హిందీ ఉపాధ్యాయులకు హిందీ ప్రచారకులకు కేంద్రీయ హిందీ సంస్థాన్ ద్వార శిక్షణా తరగతుల సర్టిఫికేట్లతో హిందీ సేవాసదన్ ద్వార ఘనంగా సత్కరించబడి అతిథుల ద్వార ప్రదానం చేయబడినది. ఈ కార్యక్రమంలో హిందీ సేవాసదన్ కన్వీనర్ ఇంతియాజ్, హిందీ శిక్షణార్థులు, హిందీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యాసంస్థలలో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి

**- నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలను సీజ్ చేయాలి**

**- అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**- పాఠశాలలో ఒక సెక్షన్లకు పర్మిషన్ తీసుకొని మూడు నాలుగు సెక్షన్లు నడుపుతున్న పాఠశాలలను సీజ్ చేయాలి**

**- విద్యాశాఖ ఆదేశాలను లెక్కచేయని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ప్రసాద్ బాబు కి వినతి**



**అనంతపురం, కదిలించే వార్త, మే 08 :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ప్రసాద్ బాబు కి తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు నగర అధ్యక్షులు మంజునాథ్ మాట్లాడుతూ ప్రభుత్వాన్నిబంధనల ప్రకారం విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేయకూడదని నిబంధన ఉన్నప్పటికీ అనంతపురం నగరంలో శ్రీ చైతన్య నారాయణ ఇన్ఫినిటీ బివిఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ వెరీడియన్ భాష్యం ఏరా ఇంటర్నేషనల్ స్కూల్ సంసిద్ మరికొన్ని పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా మే నెలలో చేసుకుంటే ఒక ఫీజు జూన్ జూలైలో చేసుకుంటే మరొక ఫీజు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు తెలియజేసి ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభించారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఒకటవ తరగతికి నుంచి 10వ తరగతి వరకు 15వేల రూపాయల నుంచి 20వేల రూపాయల వరకు పుస్తకాల పేర్లతో విక్రయిస్తా ఉన్నారు కేవలం కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యులు పుస్తకాలకే కాకుండా షూ టై బెల్టు యూనిఫామ్ రకరకాల పేర్లతో విద్యార్థుల తల్లితండ్రుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో విచ్చలవిడిగా రెండు బ్రాంచ్ లకు అనుమతులు తీసుకొని ఐదు ఆరు బ్రాంచ్లు నడుపుతున్నప్పటికీ వాటిపైన ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని మండిపడ్డారు.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఒక సెక్షన్ కు తీసుకొని అదునంగా మూడు నాలుగు సెక్షన్లు నిర్వహిస్తున్న పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాశాఖ ఆదేశాలను ఏమాత్రం లెక్క చేయకుండా ప్రభుత్వ నిబంధన తుంగలో తొక్కుతూ ముందస్తు అడ్మిషన్లు పుస్తకాల వ్యాపారం చేస్తున్న పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు నాని బాబ్జాన్ కార్తీక్ పాల్గొన్నారు

# ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించిన సీఎం చంద్రబాబు.

**- సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, శంకుస్థాపనల గడువును కలెక్టర్ల కాన్ఫరెన్స్ వేదికగా ప్రకటించిన ముఖ్యమంత్రి.**

**- 25 ప్రాజెక్టుల పూర్తి, పనులు ప్రారంభించే గడువును ప్రకటించిన సీఎం**

**- ఇప్పటి వరకు ఏ ప్రభుత్వమూ ప్రకటించని విధంగా ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించిన సీఎం.**

**- ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటేలా సీఎం చంద్రబాబు ప్రకటన.**

**- ముఖ్యమంత్రి ప్రకటించిన సాగు నీటి ప్రాజెక్టుల వివరాలివే..:**





**అమరావతి, కదిలించే వార్త, మే 08** : 1. కాటన్ బ్యారేజ్ గేట్స్ (ఫౌండేషన్) – జూన్ 20262. పోలవరం ఎడమ ప్రధాన కాలువ – జూలై 20263. గుంటూరు ఛానల్ ఆధునీకరణ (ఫౌండేషన్) – జూలై 20264. వెలిగొండ ఫేజ్ – 1 – ఆగస్టు 20265. తుంగభద్ర కొత్త గేట్లు – జూన్ / జూలై 20266. హంద్రీ నీవా బ్రాంచ్ (ఫౌండేషన్) – ఆగస్టు 20267. గాలేరు నగరి (ఫౌండేషన్) – ఆగస్టు 20268. నేరడి బ్యారేజ్ (ఫౌండేషన్) – నవంబర్ 20269. మద్దువలస ఫేజ్–2 – జనవరి 202710. హీర మండలం ఎత్తిపోతల పథకం – ఏప్రిల్ 202711. నాగావళి – చంపావతి నదుల లింక్– జూన్ 202712. పోలవరం ప్రాజెక్ట్ – జూన్ 202713. బుడమేరు ఫ్లడ్ ప్రొటెక్షన్ (అండర్ టన్నెల్, డ్రైనేజ్ ఛానల్, కొల్లేరు వరకు) – జూన్ 202714. ముక్త్యాల ఎత్తిపోతల పథకం – జూన్ 202715. వంశధార ఫేజ్–2 స్టేజ్–2 (హిర మండలం బ్యారేజ్) – జూలై 202716. చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 1 – జూన్ / జూలై 202717. హంద్రీ–నీవా ఫేజ్–2 – జూలై 202718. తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ – జూలై 202719. నీవా బ్రాంచ్ కెనాల్ (మూలపల్లి వరకు) – డిసెంబర్ 202720. మూలపల్లి లిఫ్ట్ – డిసెంబర్ 202721. మడకశిర బ్రాంచ్ కెనాల్ వైడెనింగ్ – డిసెంబర్ 202722. ఝంఝావతి రిజర్వాయర్ – డిసెంబర్ 202723. వేదవతి ఎత్తిపోతల పథకం – జూన్ 202824. భైరవాని తిప్ప – జూన్ 202825. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ – జూన్ 2028



# జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష.

- నేరాల కట్టడి, రోడ్ ప్రమాదాలు, సైబర్ నేరాలు వంటి అంశాలపై చర్చ

- గతేడాదితో పోల్చుకుంటే క్రైమ్ రేట్ తగ్గిందని సమావేశంలో ప్రజెంట్ చేసిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా



**అమరావతి, కదిలించే వార్త, మే 08** :మహిళలపై నేరాలు 7%, చోరీలు 8%, ఆర్థిక నేరాలు 0.3%, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 30% తగ్గాయని వెల్లడించిన డీజీపీ.సైబర్ నేరాల్లో మొత్తం రూ.652 కోట్లను బాధితులు కోల్పోయారని.. వీటిల్లో రూ.116 కోట్లు ఫ్రీజ్ చేయగలిగామన్న డీజీపీ.ఆర్థిక నేరాలను కట్టడి చేసే విషయంలో మరింత యాక్టివ్ గా పని చేయాలని సీఎం సూచన.సైబర్, ఆర్థిక నేరాలను కట్టడి చేసేలా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్న ముఖ్యమంత్రి.రోడ్ ప్రమాదాల నివారణకు మరింతగా ఫోకస్ తో పనిచేయాలన్న సీఎం చంద్రబాబు.కన్విక్షన్ రేట్ 2025లో 44 శాతంగా ఉంటే... 2026లో 49.8 శాతానికి పెరిగిందని వివరించిన డీజీపీ....దీన్ని 70 శాతానికి తీసుకువెళ్లాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన సిఎం చంద్రబాబుఇన్ విజిబుల్ పోలీస్...విజిబుల్ పోలీసింగ్ అనేది చేసి చూపించాలన్న ముఖ్యమంత్రిపోలీసుల చర్యలు చూసి నేరం చేయాలంటే భయపడే పరిస్థితి రావాలన్న సిఎంఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...టెక్నాలజీని వినియోగించి ఆధారాలు సేకరించటం, దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలి. సైబర్ నేరాలను నియంత్రించేలా సైబర్ ఫోర్సుతో సైబర్ వార్ రూమ్ ఏర్పాటు చేయాలిప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ వద్ద ఇతర శాఖలతో కలిసి సమన్వయంతో పనిచేసి ఫలితాలు చూపించాలి. చోరీ కేసుల్లో ఫిర్యాదు వచ్చిన 24 గంటల్లోనే నిందితుడ్ని పట్టుకునేలా చర్యలు ఉండాలి50 వేల కేజీల రెడ్ శాండల్ పట్టుకున్నామని.....302 కేసుల నమోదు చేసినట్లు తెలిపిన డీజీపీఎర్రచందనం స్మగ్లింగ్ కేసుల్లో 91 శాతం కన్విక్షన్ నమోదైనట్లు తెలిపిన డీజీపీ డ్రోన్ల ద్వారా గడచిన ఏడాదిలో 1 లక్ష ఫ్లైయింగ్ అవర్స్ ద్వారా సర్విలెన్స్ పెట్టామని, సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్లలోనూ డ్రోన్ల వినియోగం పెంచామని తెలిపిన డీజీపీ కుల వివాదాలు, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాలపై తాము పాటించిన విధానాలను వివరించిన పలువురు జిల్లా ఎస్పీలు

# ధర్మవరం నియోజకవర్గ తాగునీటి సమస్యలపై అమరావతిలో కలెక్టర్‌తో మంత్రి సత్యకుమార్ సమీక్ష

- మంచినీటి సరఫరాపై కలెక్టర్‌కు కీలక సూచనలు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

- ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోండి --

- ధర్మవరం ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారాలే లక్ష్యం --

- బడ్జెట్ సమస్యలు ఉంటే జనరల్ ఫండ్, డీఎంఎఫ్ నుంచి నిధులు విడుదల చేసి పనులు వేగవంతం చేయండి.--

- గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి, పశుగ్రాస సమస్యలపై దృష్టి సారించాలి --

- ప్రజల మౌలిక సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం--

- మంత్రి సత్యకుమార్ యాదవ్





**శ్రీ సత్యసాయి జిల్లా, కదిలించే వార్త, మే 08:**-- ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారు అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సమావేశంలో సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారితో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న మంచినీటి సమస్యలను మంత్రి గారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా నీటి సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలకు వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ధర్మవరం పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్లు, అదనపు కుళాయిల ఏర్పాటు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక బృందాలను నియమించి ప్రతి వార్డులో పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. దీనిపై స్పందించిన సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ధర్మవరం పట్టణం మరియు మండలాల్లో తాగునీటి సమస్యలపై నిరంతరం సమీక్ష కొనసాగిస్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని, ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధుల కొరత తలెత్తితే జనరల్ ఫండ్ లేదా జిల్లా ఖనిజ నిధి (ఐవీఫీ) ద్వారా అవసరమైన నిధులను విడుదల చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో కూడా సాగునీటి కొరత, పశుగ్రాస సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కోరారు. రైతులు, పశుపోషకులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు, కాలువల పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన చోట తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# సంస్కృతి సేవా సమితి సహకారంతో కంటి శస్త్రచికిత్సల లబ్ధిదారులకు ఫాలోఅప్ వైద్య సేవలు

- సంస్కృతి సేవా సమితి సహకారంతో 396 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీకి ఏర్పాట్లు

- సంస్కృతి సేవా సమితి ద్వారా రేపు నెల జూన్ 24న ఉచిత కంటి అద్దాల పంపిణీకి ఏర్పాట్లు

- కంటి శస్త్రచికిత్సల అనంతరం లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక పరీక్షలు

- కంటి శస్త్రచికిత్సలు చేయించుకున్న లబ్ధిదారులకు తదుపరి ప్రత్యేక వైద్య పరీక్షలు


-196 మంది లబ్ధిదారులకు వైద్య పరీక్షలు నిర్వహించిన నిపుణుల బృందం --

180 మందికి కంటి అద్దాల కోసం లెన్స్ కొలతలు --


- సంస్కృతి సేవా సమితి సహకారంతో ఒక్కో లబ్ధిదారికి దాదాపు రూ.3000 విలువ చేసే కంటి అద్దాలు --

- మంత్రి సత్యకుమార్ యాదవ్





**ధర్మవరం, కదిలించే వార్త, మే 08:** ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో, సంస్కృతి సేవా సమితి సహకారంతో, శంకర నేత్రాలయ (Sankara Nethralaya -- USA) ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ (వీజూఖా) ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా కొనసాగుతోందని మంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. గత నెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో మొత్తం 1000 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 396 మందికి కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొంది. శస్త్రచికిత్సలు చేయించుకున్న లబ్ధిదారులకు శుక్రవారం ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో శంకర నేత్రాలయ నిపుణులైన వైద్యులచే తదుపరి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా మొదటి విడతగా 196 మంది లబ్ధిదారులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో 180 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించి, వారికి తగిన లెన్స్‌ల కొలతలు తీసుకున్నట్లు మంత్రి కార్యాలయం వివరించింది. ఈ 180 మంది లబ్ధిదారులకు రేపు జూన్ 24న ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపింది. ఒక్కో లబ్ధిదారికి దాదాపు రూ.3000 విలువ చేసే కంటి అద్దాలు అందిస్తున్నట్లు పేర్కొంది. అదేవిధంగా పరీక్షలు నిర్వహించిన 196 మందిలో మరింత ప్రత్యేక వైద్య సేవలు అవసరమైన 16 మందిని చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రెఫర్ చేసినట్లు పేర్కొంది. అక్కడ వారికి అవసరమైన అధునాతన వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించింది. మరోవైపు, ఇంకా మిగిలిన 200 మంది లబ్ధిదారులకు రేపు తదుపరి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. శస్త్రచికిత్స అనంతరం బాధితులు కోలుకుంటున్న తీరును వైద్య బృందం పరిశీలించి, వారికి అవసరమైన సూచనలు, మందులు అందజేసినట్లు పేర్కొంది. గ్రామీణ మరియు పేద ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో, సంస్కృతి సేవా సమితి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి కార్యాలయం సూచించింది.



# బీసీ బిడ్డల విద్యకు 'వసతి' దన్ను

- పెనుకొండకు కొత్తగా 3 బీసీ హాస్టళ్లు మంజూరు
- పరిగి, రొద్దం, సోమందేపల్లిలో ఏర్పాటు
- రెండు బాలికల హాస్టళ్లు, ఒక బాలుర హాస్టల్
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి హాస్టళ్లు ప్రారంభం
- విద్యార్థులను చేర్పించేలా బీసీ సంక్షేమశాఖాధికారులు కసరత్తు
- హాస్టళ్ల మంజూరులో ఫలించిన మంత్రి సవిత కృషి
- బీసీ బిడ్డలకు ఉన్నత విద్యే లక్ష్యం : మంత్రి సవిత



పెనుకొండ/శ్రీసత్యసాయి జిల్లా, కదిలించే వార్త, మే 08 :

పెనుకొండ/శ్రీసత్యసాయి : బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఎస్.సవిత నేతృత్వంలో బీసీ బిడ్డలకు విద్యతో పాటు ఆరోగ్య భద్రత, నాణ్యమైన ఆహారం అందిస్తోంది. ప్రభుత్వమందించిన ప్రోత్సాహంతో ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్ ఫలితాల్లో బీసీ బిడ్డలు అత్యున్నతమైన ఫలితాలు సాధించడమే ఇందుకు నిదర్శనం. ఈ నేపథ్యంలో, పెనుకొండ నియోజక వర్గంలో వెనుకబడిన తరగతి విద్యార్థులందరికీ విద్య అందేలా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నియోజక వర్గంలో కొత్తగా మూడు బీసీ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పరిగి, రొద్దం, సోమందేపల్లిలో ఏర్పాటు చేయబోయే ఈ బీసీ హాస్టళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించడానికి ఇప్పటికే చర్యలు చేపట్టింది. పరిగి, రొద్దంలో బాలికల హాస్టళ్లను, సోమందేపల్లిలో బాలుర హాస్టల్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మూడు హాస్టళ్ల నిర్వహణకు హెచ్.డబ్ల్యూ.వో.లను(వార్డెన్లు) నియమించే పనిలో జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులు తలమునకలయ్యారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే హాస్టళ్లలో బీసీ విద్యార్థులు చేరేలా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లాలో 61 బీసీ హాస్టళ్లు ఉన్నాయి. పెనుకొండ నియోజ వర్గంలో నాలుగు బీసీ హాస్టళ్లు ఉన్నాయి. వాటిలో రెండు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు కాగా, మరో రెండు ప్రీ మెట్రిక్ హాస్టళ్లు. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే మూడు హాస్టళ్లను కలిపి జిల్లాలో హాస్టళ్ల సంఖ్య 64కు చేరుకోనుంది.

## వార్డెన్ల నియామకానికి కసరత్తు

వచ్చే నెలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుండడంతో, కొత్తగా ఏర్పాటుచేయబోయే హాస్టళ్లలో హెచ్.డబ్ల్యూ.వో.లను(వార్డెన్లు) నియామకానికి జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులు చర్యలు ప్రారంభించారు. తమ శాఖలో సిబ్బంది కొరత కారణంగా, ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులను నియమించాలని ఆ శాఖ జిల్లా అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కు ఓ లేఖను సైతం జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారులు రాశారు. హెచ్.డబ్ల్యూ.వో.ల (వార్డెన్లు) నియామకంపై ఇతర శాఖల అధికారులకు లేఖ రాశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలనకు, హెచ్.డబ్ల్యూ.వోల నియామకానికి ఓ కమిటీని ఏర్పాటు చేయబోతున్నారు. కొద్ది రోజుల్లోనే హెచ్.డబ్ల్యూ.వోల నియమించేలా బీసీ సంక్షేమశాఖాధికారులు చర్యలు ప్రారంభించారు.

## హాస్టళ్ల మంజూరులో ఫలించిన మంత్రి సవిత కృషి

నియోజక వర్గంలో బీసీ విద్యార్థులకు ఉన్నతవిద్య అందించాలన్న లక్ష్యంతో మంత్రి సవిత పనిచేస్తున్నారు. పేదలు, కూలీల పిల్లలు విద్యకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో నియోజక వర్గంలో కొత్తగా మూడు బీసీ హాస్టళ్లు ఏర్పాటు చేసేలా మంత్రి సవిత కృషి చేశారు. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, పేదరికంతో బీసీ బిడ్డల డ్రాపౌట్లు పెరుగుతున్నాయని వివరించారు. ఉన్నత విద్య చదవాలని ఉన్నా పేదరికం కారణంగా మరికొందరు బడి బయటే ఉండిపోతున్నారని తెలిపారు. మంత్రి సవిత వినతిని మన్నించి, పెనుకొండ నియోజక వర్గంలో మూడు బీసీ హాస్టళ్ల ఏర్పాటుకు పచ్చజెండా ఊపారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే పరిగి, రొద్దం, సోమందేపల్లిలో బీసీ హాస్టళ్లలో విద్యార్థులను చేర్చించడానికి బీసీ సంక్షేమ శాఖాధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు ప్రారంభించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులను గుర్తించి, బీసీ హాస్టళ్లలో చేర్పించాలని జిల్లాలో మండల విద్యాశాఖాధికారులను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కోరారు. పేద, వలస కూలీల పిల్లలతో పాటు హాస్టళ్లలో ఉంటూ చదువుకోవాలని ఆస్తకి చూపే బీసీ విద్యార్థులను ఈ మూడు హాస్టళ్లలో చేర్పించేలా కృషి చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, తమ బిడ్డలను బీసీ హాస్టళ్లలో చేర్పించాలని కోరుతున్నారు.

## బీసీ బిడ్డలకు ఉన్నత విద్యే లక్ష్యం : మంత్రి సవిత

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ బిడ్డలకు ఉన్నత విద్య అందించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. సన్న బియ్యం భోజనంతో కూడిన మెనూ అమలు చేస్తూ, నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. పరిశుద్ధమైన తాగునీరు అందించడానికి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బందిని, రుచికరమైన భోజనం అందించడానికి కుక్ లు, కమాటీలను నియమించామన్నారు. తరగతి గదులు, విశ్రాంతి గదుల్లోకి దోమలు చొరబడకుండా ఉండేలా దోమ తెరలు ఏర్పాటు చేశామన్నారు. టెన్త్, ఇంటర్ లో మెరుగైన ఫలితాలు సాధించడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధనలతో పాటు మెటీరియల్ అందజేస్తున్నామన్నారు. హాస్టళ్లు, గురుకులాల ద్వారా బీసీ బిడ్డలకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్య అందిస్తున్నామన్నారు. నియోజక వర్గంలో బీసీ బిడ్డలెవరూ బడి బయట ఉండకూడదనే లక్ష్యంతో, పరిగి, రొద్దం, సోమందేపల్లిలో బీసీ హాస్టళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీసీ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు తల్లికి వందనం, విద్యామిత్ర కిట్లు అందజేస్తామన్నారు. విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకోవొచ్చని, బీసీ సామాజిక వర్గానికి చెందిన తల్లిదండ్రులు తమ బిడ్డను బడిలో చేర్పించాలని కోరారు. విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, వారికి విద్యతో పాటు ఆరోగ్య, రక్షణ భద్రత కల్పిస్తామని మంత్రి సవిత తెలిపారు.

# రిట్రోస్పెక్టివ్ సీనియారిటీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం : రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ REF



అనంతపురం, కదిలించే వార్త, మే 08 :


ఇటీవల అన్ని శాఖల సచివాలయ ఉద్యోగుల సీనియార్టీ జాబితాలు ప్రకటించడం పట్ల రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉద్యోగుల సంఘం రీజినల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే ప్రకటించిన సీనియారిటీ జాబితాలో కొన్నిచోట్ల పొరపాట్లు జరిగాయి రిట్రోస్పెక్టివ్ సీనియారిటీకి దారితీసాయి ఇది తీవ్ర అన్యాయం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం, సుప్రీంకోర్టు జడ్జిమెంట్కు వ్యతిరేకం . 2019లో నోటిఫికేషన్ లో +ూ మీ చీశీ 166 ద్వారా గ్రేస్ మార్కులతో ఇచ్చిన ఉద్యోగులను ఫేజ్ 1, ఫేజ్ 2, ఫేజ్ 3, ఇవ్వడం జరిగింది. ఫేజ్ 3 లో ఉన్న ఉద్యోగులు సీనియారిటీలో ముందుకెళుతూ ఫేజ్ 2 జాబితాలోకి పోవడం ప్రభుత్వానిబంధనలకు విరుద్ధం,+ూ 166 ౢాశీఅత్ 13 నిబంధనకు, జణహీూ డైరెక్టర్ వారి ఆదేశాలకు,ఏపీ సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్ 33 కి వ్యతిరేకంగా ఉంది వాటిని సవరించాలని, అదేవిధంగా సీనియార్టీ జాబితాను డేటాఫ్ అపాయింట్మెంట్ ఆధారంగా తయారు చేయాలని, ప్రొఫెషన్ డిక్లేర్ లేటుగా అయిన వాళ్లకు జూనియర్ ర్యాంకుల కేటాయిస్తూ, అంతర్ జిల్లా బదిలీల ఉద్యోగులను, సస్పెన్షన్ గురైన ఉద్యోగులను సీనియార్టీని సవరించి క్రమబద్ధం చేయాలని విన్నవించడం జరిగింది. డైరెక్టర్ స్పందిస్తూ ముందే ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయని ఏ ఒక్కరికి అన్యాయం జరగదని రీజినల్ డైరెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్, రాయలసీమ అధ్యక్షుడు దాసరి ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి వేపమాన వినోద్ కుమార్, జానీ శంకర్ ,హరి ,నరసింహమూర్తి రమేష్ ,రాజయ్య సంఘం సలహాదారుడు న్యాయవాది రామాంజనేయులు పాల్గొన్నారు.




# మహిషాసురుడి కథ కరావళి

కన్నడ హీరో ప్రజ్వల్ దేవరాజ్ నటించిన తాజా చిత్రం 'కరావళి'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో గురుదత్త గనిన తెరకెక్కించారు. త్వరలో విడుదలకానుంది. సోమవారం ఫస్ట్‌లుక్ ప్రోమోను విడుదల చేశారు. ఓ వైపు గేదె ప్రసవం, మరోవైపు హీరో జననం..ఈ రెండింటికి ఏదో సంబంధం ఉన్నట్లు చూపించడం..చివరకు హీరో మహిషాసురుడిగా మారినట్లు చూపించడం ఉత్కంఠను పంచింది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'కరావళి అనే గ్రామంలో జరిగే కథ ఇది. మన భాష, సంస్కృతి మూలాల్లోంచి కథను తీసుకున్నాం. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతాయి. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: అభిమన్యు సదానందన్, సంగీతం: సచిన్ బస్రూర్.

# గేమ్‌ఛేంజర్ వచ్చేది అప్పుడే?



రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' విషయంలో కొత్త అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ఎప్పుడు విడుదల అవుతుందా? అని ఆశగా ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది నిజంగా చల్లని వార్తే. వచ్చే ఏడాది సమ్మర్‌లోపు ఈ చిత్రం షూటింగ్‌ను ముగించనున్నట్టు సమాచారం. దాదాపు 90శాతం ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. ఇదిలావుంటే.. శంకర్ దర్శకత్వంలోనే కమల్‌హాసన్ నటిస్తున్న 'భారతీయుడు 2' కూడా పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దీన్నిబట్టి ఒక రెండునెలలు అటుఇటుగా రెండు సినిమాలూ విడుదలయ్యే అవకాశం ఉందని సినీవర్గాల సమాచారం. ఇక రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' సినిమా విషయానికొస్తే, సమకాలీన రాజకీయాలను ప్రశ్నిస్తూ, వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ శంకర్ తెరకెక్కిస్తున్న విప్లవాత్మక చిత్రంగా 'గేమ్‌ఛేంజర్'ని చెప్పొచ్చు. ఇందులో రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కైరా అద్వానీ, అంజలీ కథానాయికలు. ఇంకా శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



# పద్దెనిమిదేళ్ల విరామం తర్వాత

త్రిష అందంగా ఉంటుంది. తెరపై ఆమె యాటిద్యూడ్ మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా ఉంటుంది. ఆ నవ్వు విప్పారిన పొద్దుతిరుగుడుపువ్వులా ఉంటుంది. మొన్నామధ్య వచ్చిన మణిరత్నం 'పొన్నియన్ సెల్వన్'లో చాలామంది హీరోయిన్లున్నా, అందంలో అందరికంటే ఒకమార్కు ఎక్కువ త్రిషకే పడిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అందుకే.. నేటికీ పెద్దపెద్ద సినిమాలు ఈ అందాన్నే వరిస్తున్నాయి. ఇటీవలే తమిళ విజయ్‌కి జోడీగా ఆమె నటించిన 'లియో' సినిమా విడుదలై మంచి వసూళ్లే రాబట్టింది. త్వరలో మరో భారీ సినిమాలో నటించనుంది త్రిష. అది కూడా తెలుగు సినిమా. అందునా మెగాస్టార్ సినిమా. అవును.. చిరంజీవి హీరోగా మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో త్రిష ప్రధాన కథానాయికగా ఎంపికైంది. అనుష్క, నయనతార, ఐశ్వర్యరాయ్ ఇలా చాలామంది హీరోయిన్ల పేర్లు ఈ పాత్ర విషయంలో వినిపించాయి. చివరకు త్రిష ఖరారైంది. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.



# బాలీవుడ్‌లో సత్తా చూపిస్తా

అగ్ర కథానాయిక కీర్తి సురేష్ ఏ పాత్రలోనైనా చక్కగా ఒదిగిపోతుంది. వాణిజ్య చిత్రాలతో పాటు మహిళా ప్రధాన కథాంశాల్లో కూడా తనదైన నటనతో మెప్పిస్తుంది. ఈ ఏడాది విడుదలైన 'దసరా' చిత్రంలో వెన్నెలగా అద్భుతాభినయంతో మెప్పించింది. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తూ నటిస్తున్న వెబ్ సిరీస్ 'అక్క'. పీరియాడిక్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కనున్న ఈ సిరీస్‌ను బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్‌లో రాధికా ఆప్టేతో కలిసి నటించనుంది కీర్తి సురేష్. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ఈ సిరీస్ తాలూకు రిహార్సల్స్ ముంబయిలో జరుగుతున్నాయి. సోమవారం ముంబయిలో అడుగుపెట్టిన కీర్తి సురేష్ తన తొలి బాలీవుడ్ వెబ్ సిరీస్ గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. బాలీవుడ్‌లో తన ప్రయాణం ఈ సిరీస్‌తో మొదలుకావడం ఆనందంగా ఉందని, తాను పోషించిన పాత్ర కూడా పూర్తి కొత్తదనంతో ఉంటుందని కీర్తి సురేష్ పేర్కొంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్

# వైమానిక వీరుని కథ

వైమానిక వీరుల పరాక్రమాలను, విధి నిర్వహణలో వారు ఎదుర్కొన్న సవాళ్లను ఆవిష్కరిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి శక్తిప్రతాప్ సింగ్ దర్శకుడు. మానుషి చిల్లార్ కథానాయిక. సందీప్ ముద్దా నిర్మాత. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 16న విడుదల చేయబోతున్నారు. త్వరలో టీజర్ రిలీజ్ కానుంది. దర్శకుడు మాట్లాడుతూ ' ఈ సినిమాలో వరుణ్‌తేజ్ ఎయిర్ పైలట్‌గా కనిపిస్తాడు. రాడార్ ఆఫీసర్ పాత్రలో కథానాయిక మానుషి చిల్లార్ నటిస్తున్నది. ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో వస్తున్న తొలి తెలుగు చిత్రమిది. దేశం ఎదుర్కొన్న అతిపెద్ద వైమానిక దాడుల నేపథ్యంలో యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించాం. దేశభక్తి ప్రధానంగా ఆకట్టుకుంటుంది. 'మేజర్' వంటి విజయం తర్వాత సోనీ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందనే నమ్మకం ఉంది' అని చిత్రబృందం పేర్కొంది.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710